''మరి!'' ప్రశ్నార్థకంగా చూశాడు అప్రావ్

''రెండు నెలలపాటు మీ పోర్షన్ మొత్తం కావాలి. అందుచేత వేరేయిల్లు చూసుకోండి'' ఇక చెప్పేది ఏమీలేనట్లు లోపలికి వెళ్ళిపోయాడు.

బాంబు ప్రేలినట్లు అదిరిపడ్డాడు అప్రావ్.

''పెళ్ళి మీ అమ్మాయిక్కాదు మా కు చేస్తున్నారు'' మనసులో గొణుక్కుంటూ వెళ్ళిపోయాడు అప్రావ్.

మళ్ళీ అద్దెయింటి వేటలో పడ్డాడు అప్రావ్.

ఒకచోట యిల్లు ఖాళీగా వుందిట.

ఇల్లు బాగానే వున్నది. అన్ని సౌకర్యాలున్నాయి. అద్దె సరసంగానే వున్నది. కాని వారి యింట్లో ఆడపిల్లలు తెగతిరుగు తున్నారు.లెక్క పెట్టాడు.

ఆరుగురు! అందులో పెళ్ళీడుకొచ్చినవాళ్ళు ముగ్గురు !

అది గమనించిన అప్రావ్ యధాలాపంగా అడిగాడు.

''పెళ్ళంటూ జరిగితే స్వతంలో కదా చేసేది''

''నాకెప్పుడో పెళ్ళి అయిపోయింది బాబూ! పైగా ఆరుగురు ఆడపిల్లలు కూడాను''

''మీక్కాదండీ ! మీ ఆడపిల్లలకు''

''ఆకాశమంత పందిరీ, భూదేవంత అరుగూ వేసి ఇద్దరమ్మాయిలకు పెళ్ళి చేశాం. చుట్టుప్రక్కల రెండు మూడు కొంపలని ఖాళీ చేయించి మరి అట్టహాసంగా చేశాము. మిగితా అమ్మాయిలకు కూడా యిలాగే వైభవంగా పెళ్ళి...'' ఆయన అలా మాట్లాడుతునే వున్నాడు.

ఇలా అప్రావ్ ఒక నమస్కారం పెట్టి వెళ్ళనూ వెళ్ళిపోయాడు.

మరో యిల్లు చూశాడు అప్రావ్.

తలుపు తట్టాడు.

తలుపు తీశాడు ఆ యింటి యజమాని.

''మీ యింట్లో ఆడపిల్లలున్నారా ? '' అడిగాడు అప్రావ్ ఇటునుంచి నరుక్కొస్తే మంచిదని.

అప్రావ్ కాలరు పట్టుకున్నాడతను.

''ఎవ్వడ్రా నువ్వు! మా ఆడపిల్లలతో నీకేమి పని ? '

దిగ్భ్రాంతి చెందాడు అప్రావ్. ''అది కాదు సార్ ! పెళ్ళి అయిన ఆడపిల్లలు.

పెళ్ళి కావలసిన ఆడపిల్ల లెంతమంది ?'' అయోమయంలోపడి అడ్డదిడ్డంగా మాట్లాడటం మొదలెట్టాడు అప్రావ్ !

అప్రావ్ చెంప చెళ్ళుమంది.

ఆ దెబ్బతో మత్తు వదిలిపోయింది

''మీ యింట్లో అద్దెకిచ్చే పోర్షన్‌వుందిటగా! సర్దుకుని అన్నాడు అప్రావ్.

''మా యింట్లో అద్దెకుండి ఆడపిల్లలను వేధించుదామనా రాస్కెల్ !''

మెడ పట్టి బయటకు గెంటాడు అతను.

రోడ్డుమీద పడ్డ అప్రావ్ బట్టలు దులుపుకున్నాడు. ఛ ! ఛ . రాంగ్ రూటులో మాట్లాడినట్లున్నానని గొణుక్కున్నాడు.

ఇంకో యిల్లు చూశాడు అప్రావ్.

(పాఠకులు క్షమించాలి. ఏమిటీ ఈమహానుభావుడు దేశంలో యిళ్ళన్నీ తిప్పి బోర్ కొట్టిస్తున్నాడు అని విసుక్కోవచ్చు. కధ రసవత్తరంగా సాగాలంటే యీ మాత్రం బోర్ తప్పదు)

ఫరవాలేదు.

మూడు వాటాలు... ఏవరి వాటా వాళ్ళకు వేరే పంపూ. లెట్రినూ !

''గొడవలు రాకుండా ఎవరికి కావలసినవి వాళ్ళకు ప్రత్యేకంగా కట్టించాను ! యికిలించాడు యజమాని.

ముగ్ధుడయ్యాడు అప్రావ్.

అద్దె యింటి వాళ్ళ వాటాల మధ్య గొడవలు రాకుండా శాంతిని స్థాపించ గలిగిన యీ మహోన్నతుని సేవలు వినియోగించుకుంటే దేశం అంతటా శాంతి నెలకొనదా !

తిరిగి పాత పాట ప్రారంభించాడు అప్రావ్ ''మీ పిల్లలకి......''

''ఏం పిల్లలండి బాబూ! చెడిపోతున్నారు. పిదపకాలం పిదప బుద్ధులు! వినే రకాలా!''

''మీ పిల్లలకి......''

''పిల్లలు పాడయిపోతున్నారండి. వెనుకటి కాలంలో ఈ వెధవ ఫ్యాషన్‌లుండేవా? ఆ రోజులలో మంగలిముందు తలవంచుకుని బుద్ధిగా పెద్దలు శాసించినట్లుగా డిప్పలు కొట్టించుకునే వారు... ఇపుడో! నల్లకళ్లజోడెట్టుకుని వంటినిండా జుట్టుతో ఎలుగుబంటిలా వుంటున్నారు. అలాగే పెద్దలు నిర్ణయించిన పెళ్ళిళ్ళనే చేసుకుని సుఖంగా కాపురాలు చేసుకునేవారు. ఇప్పుడు ప్రేమ వివాహాలు, వర్ణాంతర వివాహాలూ! ఛ!ఛ! మాయదారి కాలం!'' అనర్గళంగా చెప్పుకు పోతున్నాడు ఆయన.

''మీ పిల్లలకి......''

''అసలు కాలేజీలకు వెడుతోంది ఎందుకంట! ప్రేమించుకోవటానికి, స్ట్రైకులు చేయటానికీ కాకపోతే! పరిస్థితి యిలా వుంటే దేశం పాడవక ఏమవుతుందట!'' రంకెలు వేస్తున్నాడాయన.

భయం వేసింది అప్రావ్‌కి.

''మీ పిల్లలకి......'' నీరసంగా అన్నాడు అప్రావ్.

''ఏమిటన్నారూ''

''మీ పిల్లలకి!''

''ఆఁ! నా పిల్లలకి'' క్వొశ్చెను మార్కు మొహం పెట్టాడు.

''పెళ్ళి చేశారా'' నోరు పెగల్చుకుని అన్నాడు అప్రావ్.

ఆయన ఆశ్చర్యపోయి పడీపడీ నవ్వసాగాడు.

బిక్కమొహం పెట్టాడు అప్రావ్.

''చూడండి. చూడండి నా పిల్లలకు సంబంధాలు! కాకపోతే వధూవరులకు అయిదేళ్ళ ఎడం వుండాలి. అలా చూడగల్గితే యిప్పుడే చేసేస్తాను వాళ్ళకు పెళ్ళి!'' అంటూ లోపలికి వెళ్ళి ఇద్దరు మగపిల్లలను తీసుకొచ్చాడు.

''వీరే నా సంతానం! ఆ వెధవకి మూడేళ్ళు! ఈ కుంకకి ఏడాది!'' అన్నాడు సీరియస్‌గా.

అర్థం చేసుకున్న అప్రావ్ ఏడవలేక నవ్వాడు.

ఇహఁ అద్దె!

Succeed in Photography

ఫొటోగ్రఫీ, కలర్ ఫొటోగ్రఫీ మరియు స్క్రీన్ ప్రింటింగ్‌లను సరళమైన ఇంగ్లీషు, తమిళ భాషలలో మా గైడెన్సు ద్వారా నేర్చుకోండి.

ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి :

Kalaimathi Nilayam (P)

Nanjai Thalaiyur-639204,
Periyar Dist., TAMILNADU.

STUDY DIRECTLY

B.A., B.Com, M.A.

- ఏ విద్యార్హత అవసరములేదు
- ఎంట్రెన్సుపరీక్ష లేదు
- 25 సం॥లు నిండిన వారు BA/BCom చదువుటకు అర్హులు
- 35 సం॥లు నిండిన వారు MA చదువుటకు అర్హులు
- రికగ్నైజ్డ్ డిగ్రీ కనుక పై చదువులకు, ప్రమోషన్లకు, ఉద్యోగములకు ఉపయోగించును

పూర్తి వివరములు గల ప్రాస్పెక్టస్‌కై రు 5/-లు M.O. పంపండి

VIJAYA INSTITUTE OF CORRESPONDENCE COURSES
LALITHA COLONY (DABA GARDEN)
VISAKHAPATNAM-20

"అంత!" అంటాడు యజమాని.

"యింత!" అంటాడు అప్రావ్.

"సరే! రేపు రండి! ఆలోచించి చెబుతాను" అన్నాడు యజమాని.

మర్నాడు ఎగురుకుంటూ వెళ్ళాడు అప్రావ్.

"సారీ! మనం అనుకున్న అద్దెకంటె యాభయి రూపాయిలు ఎక్కువ యిస్తానన్నారు మరొకరు— ఎలా వదులుకొనేది చెప్పండి. పైగా నిన్న రాత్రి అడ్వాన్సుకూడా యిచ్చేశాడు"అన్నాడు యజమాని మొహం చాటుచేసుకుంటూ.

శాంతిదూతగా దీనజనోద్ధారకుడుగా నిన్నటి వరకు కన్పించిన ఈ యజమాని దేశాధినేతను చేస్తే డబ్బుకోసం దేశాన్ని అమ్మేయగలడన్పించింది. వాగ్దానాలను గడ్డిపోచగా, డబ్బే పరమావధిగా పరిగణించే ఆ యజమాని యింట్లోఎవరు అద్దెకుండగలరు ?

దిగాలుపడి తిరిగి రోడ్డున పడ్డాడు అప్రావ్.

"అప్రావ్ !"

కేకవిని వెనక్కి తిరిగిచూశాడు అప్రావ్.

సుబ్రావ్

"ఈ వీధి చివరిలో ఒక పోర్షను అద్దెకుందిట. వెళ్ళి చూడు !" అన్నాడు.

ఆ యింటి యజమాని అసల్కైత బ్రహ్మచారిట. పెళ్ళిపెటాకులు పిల్లాపీచూ బాదరబందేమీ లేవుట !

అఘ మేఘాలమీద వెళ్ళాడు అప్రావ్.

ఇంటికి సున్నం వేస్తున్నారు.

ఇహ అద్దెకిస్తారు కాబోలు.

లోపలికి వెళ్ళాడు.

ఇద్దరువ్యక్తులు కనిపించారు.

అందులో ఒకరు యింటి యజమాని. మరొకరు ఎవరబ్బా !

వచ్చినపని చెప్పాడు అప్రావ్

"లాభం లేదండీ ! వీరి కిచ్చేశాను. నిన్నే వచ్చి ఆక్రమించుకున్నారు" అంటూ రెండో వ్యక్తిని చూపించాడు.

అందినట్లే అంది చేజారిన పెన్నిధి అయిందే అని లబలబ లాడాడు అప్రావ్ !

తనరాజ్యాన్ని అక్రమంగా ఆక్రమించిన ఆ రెండోవ్యక్తి వంక గుర్రుగా చూశాడు అప్రావ్ !

వెంటనే అప్రావ్‌కి ఒక ఐడియా తట్టింది. సదరు రెండోవ్యక్తిని అడిగాడు.

"ఎక్కడ నుంచి ఖాళీ చేస్తున్నారు ?"

ఫలానా యింట్లోంచి"

"అరే ! ఆ యిల్లా ! ఆయన నాకు బాగా తెల్సినవాడేనే ! అంతకుముందు వెళ్ళి అడిగితే లేదన్నాడే"

"అవును ! అప్పుడు లేదు. యిపుడుందిగా! వెళ్ళి కనుకోకుండి !"

అప్రావ్‌కి అనుమానం వచ్చింది.

"మరి మీరెందుకు ఖాళీ చేస్తున్నట్లు"

"పిల్లలకు స్కూలు దూరమని !" సమాధానం ఇచ్చి అప్రావ్‌కి మరొక ప్రశ్నకు అవకాశం యివ్వకుండా సైకిలుమీద రివ్వున వెళ్ళిపోయాడు.

అప్రావ్‌కి మరొక అనుమానం పట్టుకుంది.

ఆ యింటి ఓనర్‌ది కుచేల సంతానం. పెళ్ళిళ్ళు అయినాయో ! లేవో ! కనుక్కుంటేసరి.

వెళ్ళాడు అప్రావ్.

"బాగున్నారా సార్ !" పలకరించాడు అప్రావ్.

"ఓ. కె." అన్నాడాయన.

ఎన్‌క్వైరీ మొదలెట్టాడు అప్రావ్.

"యింట్లో ఎవరూ లేనట్లుంది. మీరు మీ భార్యా కనబడుతున్నారు"

"పిల్లలు ఎప్పుడూ పిల్లలుగా వుంటారుటయ్యా ; ఎదగరూ ! ఆడపిల్లలు సలక్షణంగా కాపురాలు చేసుకుంటున్నారు. మగపిల్లలు ఎక్కడెక్కడో ఉద్యోగాలు చేసుకుంటున్నారు. పిల్లా పాపలతో కళకళ్ళాడుతున్నారు !" అంటూ ఫెళ్ళున నవ్వాడు.

"మొత్తానికి పిల్లలందరికి పెళ్ళిళ్ళు చేసి గట్టున వడ్డారన్నమాట ! గుడ్ !" మెచ్చుకున్నాడు అప్రావ్.

చిరునవ్వు నవ్వాడు ఆయన మీసం దువ్వుకుంటూ.

"ఇహ నా షష్ఠి పూర్తి"

ఉలిక్కిపడ్డాడు అప్రావ్.

"అదీ కూడా మూడు నెలల క్రిందటే అయిపోయింది !"

దీర్ఘంగా నిట్టూర్చాడు అప్రావ్.

"మీ యింట్లో అద్దెకిచ్చే ఆయిదు పోర్షనులలో ఒక పోర్షను ఖాళీ అయినట్లు విన్నాను"

"మరే !"

"అది నాకు కావాలి"

"సరే !"

"ఎంత ?"

"యింత !"

"దారుణం ! ఎక్కువేనండీ"

"అయితే వెళ్ళిపొండి"

"అమ్మమ్మ ! అంత మాటనకండి ! సరే కానివ్వండి ! అవసరం నాది కమక తప్పదు" ఇల్లు కలవాళ్ళకి యిల్లు లేనివాళ్ళంటే ఎంత చులకన ! నిలువునా దోపిడి చేస్తున్నారని వగచాడు అప్రావ్.

తను యింటికెళ్ళి సామాన్లను గోనెసంచులలోనూ బుట్టలలోనూ సర్దాడు. "కొత్త యింటికి వెళ్ళగానే ఆ ప్యాకేజీలు గోనె సంచులు విప్పకు ! అలాగే కొంతకాలం వుంచుకుందాం" అన్నాడు భార్యతో సీరియస్‌గా అప్రావ్

"మీకేమి మతి పోలేదు కద ! సామానులు తీయకుండా అక్కడ పనులు ఎలా జరుగుతాయండీ ?" అన్నది భార్య ఆశ్చర్యపోతూ

"ఏదో వంక పెట్టి ఆ కొత్త యింటి వాళ్ళు ఏ క్షణాన ఖాళీ చెయ్యమంటారో ! రోజులు అలా వున్నాయి" నవ్వాడు అప్రావ్.

"నేను యమ్మెల్యే కావడం ఖాయం !" కాలరెగరేసుకుంటూ మళ్ళీ అన్నాడు అప్రావ్.

వింతగా చూచింది అప్రావ్ భార్య. ఈయనకేమీ పిచ్చెక్క లేదు కద !

"ఏం యిపుడు చేస్తున్న ఉద్యోగం బాగా లేదా ! గెలిచి ఏకంగా మంత్రి అవుదామనా ! మనబ్రతుక్కి అదొక్కటే తక్కువ !" ఈసడించింది అప్రావ్ భార్య.

"అదికాదే వెర్రిమొహమా ! ఇలా మనం ప్రతి మూడు నెలలకు నాలుగుమూలలా ఇల్లు మారుతుంటే మనకి మరింత పలుకుబడి వుంటుంది. యమ్మెల్యేకి పోటీచేసి గెలవడం తేలిక !" మరింత గట్టిగా నవ్వాడు అప్రావ్.

"సంతోషించాం ! మీ జోకులకు ! ముందు మిగతా సామాన్లు సర్దండి ! అవతల తోపుడు బళ్ళవాళ్ళొచ్చారు." అని పనిలోనికి మునిగిపోయింది అప్రావ్ భార్య.

"ఏఁవాయ్! ఈ తోపుడుబండి ఖరీదు ఎంత వుంటుంది" అడిగాడు అప్రావ్ బండివాడిని సిరియస్‌గా.

"ఎందుకండి తమకుబండి" ఆశ్చర్యంగా అడిగాడతను.

"ఏంలేదోయ్ ! క్షణ క్షణానికి ఇళ్ళు మారుతూ బండ్లకు బోలెడు తగలేసేబదులు ఆ బండ్లేవో కొని నేను, నాపిల్లలు లాగిస్తే కలిసొస్తుంది కదా అని !" యికిలించాడు అప్రావ్.

"బలేవారు బాబయ్యా ! మీరు" నవ్వాడు బండి అతను.

సామానులన్ని బండ్లలోవేసి కొత్త యింటికి దారి తీశాడు.

వెంకట్రావ్ తగిలాడు.

ఏరోయ్ ! సేల్సు రిప్రజంటేటివ్‌లాగా ఎప్పుడూ బండ్ల సామానులతో కనబడతావ్ ! కొంపదీసి మళ్ళీ కొంపమారావా ఏమిటీ ?" కిసుక్కున నవ్వి సైకిల్‌మీద రివ్వున వెళ్ళిపోయాడు.

ఒక వెర్రినవ్వునవ్వి ముందుకు నడిచాడు అప్రావ్.

దారిలో పోస్టుమేన్ సింహాచలం కన్పించా

"సింహాచలం ! నేను మళ్ళీ యిల్లుమారా ఆదిగో అక్కడ కనబడుతోందే ఆ యింట్లోకి. పాత అడ్రసులకు వచ్చే నా వుత్తరాలన్ని ఆ యింట్లో యిస్తూండు" అన్నాడు అప్రావ్.

"ఎన్ని యిళ్ళు గుర్తుంచుకుని చావమంటారు నన్ను ! యిదంతా నాకు తెలవదు. మీరే పోష్టాఫీసుకువచ్చి తీసుకెళ్ళండి" అని కొంచెం ఆగి "యీ తిప్పలు ఎందుకండి. ఎంచక్కా ఆఫీసు అడ్రసుకు రాయమనండి. పర్మనెంటుగా

వుంటుంది'' అని ఉచిత సలహా పారేసి చక్కా పోయాడు సింహాచలం.

''హతవిధీ! నీక్కూడా లోకువైపోయాను గదరా సింహాచలం! యిల్లులేని వాడంటె ఎంత చులకన! అందులోను చీటికి మాటికి మారే వాళ్ళంటేను'' వాపోయాడు అప్రావ్.

మొత్తానికి కొత్త యింటిలో మారాడు అప్రావ్.

కొన్నాళ్ళు బాగానే జరిగింది.

ఇంతలో ఆవతలి వాటావాళ్ళను ఖాళీ చేయ మన్నారు.

ముందు ఎదిరించినా తరువాత లొంగిపోయి చివరికి ఖాళీచేసి వెళ్ళిపోయారు.

తరువాత రెంట్టింపు అద్దెతో మరొకరికి యిచ్చారు.

తిరిగి వెనుకవాటా వాళ్ళను ఖాళీ చేయ మన్నారు.

దాంతో విసిగిపోయి అప్రావ్ మొదలైన అద్దెకున్నవాళ్ళంతా ఒక రవుడీని మాట్లాడు కున్నారు. నెలకింత అని ఒక్కొక్క అద్దెయింటి వారు యిచ్చేటట్లు ఒప్పందం కుదుర్చుకున్నారు.

ఆ రౌడీ చేయాల్సిన పనేమిటంటే—

''ఖాళీ చెయ్!'' యింటివారు అనడమే తడవు—

''ముందు మీవని ఖాళీ!'' కత్తి చూపిస్తూ యింటివారిమీదకు వచ్చేవాడు రౌడీ.

దాంటో శారెత్తి లోపలికెళ్లి తలుపులు వేసుకునేవారు యింటివారు.

అద్దెకుంటున్నవాళ్లు విజయగర్వంతో వ్యూరేగారు.

కాని వారి ఆనందం ఎంతోకాలం నిలువలేదు.

కారణం!

ఇంటివాళ్లు కూడా ఒక రౌడీని పెట్టారు.

''ఖాళీ చేస్తారా!''అని స్వంత రౌడీ.

''నేనుండగా ఏరా ఖాళీ చేయిస్తావురా!'' అని అద్దె రౌడీ.

''అదికాదు గురూ! నీవు డబ్బు పుచ్చుకుని చేస్తున్నట్లే నేను కూడా డబ్బులు పుచ్చుకుని చేస్తున్నాను''అని స్వంత రౌడీ.

ఒకరోజు స్వంత రౌడీ అద్దెకుంటున్న వాళ్లకు అల్టిమేటమ్ యిచ్చాడు.

''మీరందరూ నాలుగు రోజులలో ఖాళీ చూలి! లేకపోతే...''

''హుం! లేకపోతే!'' మధ్యలో అడ్డువచ్చాడు అద్దె రౌడీ.

''సామానులు రోడ్డుమీదకు గిరాటేస్తాను''

''ఏమిటీ! సామానులు రోడ్డుమీదకు గిరాటేస్తావా! అదీ నా కళ్లకెదురుగానే! నేనంత చవటననుకున్నావా''

''లేకపోతే నేను చవటననుకున్నావా''

మీదమీదకు వస్తున్నారు ఆ రౌడీలు.

''సరే! మనిద్దరిలో ఎవరు చవటో తేల్చుకుందాం'' భుజాలు, తొడలు చరిచాడు. మీసాలు మెలేశాడు అద్దె రౌడీ.

అంతే!

ఇద్దరూ హోరాహోరీగా కుస్తీ పట్లు పట్టారు. పెరడంతాఒకళ్లనొకళ్లు తోసుకుంటూ కుమ్ములాడుకున్నారు. దొర్లారు. ఆ యుద్ధంలో అందంగా పెరిగిన పూలమొక్కలు, కూరపాదులు వారికింద నలిగి పచ్చడిపచ్చడయి నాశనంఅయింది.

పంపుదగ్గర పెట్టిన బిందెలు, తప్పేలాలు, చెంబులు యధేచ్ఛగా వాడుకున్నారు. అవన్నీ సొట్టలుపడి వికృతాకారంపొంది నాలుగుమూలలా పడివున్నాయి.

ఇంటివాళ్లు, అద్దెకున్నవాళ్లు తలుపుతలు వేసుకుని కిటికీలోనుంచి ఆ యుద్ధకాండను భయంభయంగా అదురుతున్న గుండెలతో చూస్తున్నారు.

ఆ యిద్దరిలో ఎవరూ గెలిచేటట్లులేరు. ఓడేటట్లు లేరు.

ఆ యిద్దరి ద్వంద్వ యుద్ధం అనంతంగా సాగుతూనే వున్నది.

యిహ లాభంలేదని ఇంటివాళ్లు,అద్దెకున్న వాళ్లు బయటకువచ్చి ఆ రౌడీలను బలవంతాన విడిపించారు.

ఈ విషయంలో అందరూ ఏకమై రౌడీలను ప్రార్థించారు.

''బాబులూ! యిహవెళ్లిరండి! ఇంతవరకు చేసింది చాలు!''అన్నాడు ముక్తకంఠంతో చేతులు జోడిస్తూ.

''చెరొక యాభయి రూపాయిలు యిలా పారెయ్యండి! వెళ్ళిపోతాం!'' అన్నారు రౌడీలు దర్పంగా.

వెళ్ళిపోతే చాలనుకుని చెరొక యాభయి రూపాయిలిచ్చారు. స్వంత యింటివారు అద్దెకుంటున్నవారు.

వాళ్ళిద్దరూ ఒకరి భుజాన ఒకరు చేతు లేసుకుని నవ్వుకుంటూ వెళ్ళిపోయారు.

వెర్రిమొహాలేసుకుని వెడుతున్న వారిద్దరి వంక చూస్తూండిపోయారందరూ.

రౌడీని పెట్టి అంతా పాడు చేశారనే కసి తోనూ, చులకనతోనూ యింటివారు అద్దెకున్న వాళ్ళను బాధపెట్టడం మొదలెట్టారు.

అద్దెకున్నవాళ్ళ సహనం నశించింది.

అందరూ ఐక్యమై ఎదిరించడమే మార్గ మనుకున్నారు.

ఆచరణలో పెట్టేశారు.

పంపు దగ్గర యింటివాళ్ళ బిందెలు కన బడితే తీసి అవతలగిరాటేసి తమ బిందెలను పెట్టుకునేవారు.

లావెట్రీ తలుపులు లాక్ చేసి తాళంచెవులు తమ దగ్గర వుంచుకునేవారు. ఇంటివాళ్ళ కనబడటం ఆలస్యం తిట్ల దండకం లంకించు కునేవారు. అద్దె నెల నెలా యివ్వడం మానేశారు. ఎవరిష్టం వచ్చినపుడు వారు ఎపుడో బుద్ధి పుట్టినప్పుడు యిచ్చేవారు.

ఇది ఒక రకంగా గెరిల్లా యుద్ధం అన్న మాట!

ఒకరోజు!

తెల్లారి లేచి చూస్తే యింటివాళ్ళున్న పోర్షన్ తాళం వేసివుంది!

''అరే! ఇంటివాళ్ళు ఏమైనట్లు? కొంపదీసి ఖాళీచేసి వెళ్ళిపోయారా ఏమిటి! ఎంత విప్లవాత్మకమైన మార్పు!'' అంటూ అప్రావ్‌తోసహా అందరూ ముక్కుమీద వేలుంచుకున్నారు..

మరునాడు—

ఎవరో ఒకాయన కుటుంబంతో బండెడు సామానులతో వచ్చి యింటివాళ్ల పోర్షన్ తాళం తీశాడు.

అద్దెకున్నవాళ్లు నోరెళ్లబెట్టి చూస్తున్నారు.

''ఈయనెవరు? యింటి ఓనర్ ఏమైనట్టు?''

అప్రావ్ ఆయనదగ్గరకు వెళ్ళాడు.

తన సందేహాన్ని బయటపెట్టాడు.

''ఏముందీ! ఈ యింటాయన మీ బాధలు పడలేక అక్కడ మా పోర్షన్‌లోనికి అద్దెకు వచ్చాడు. ఇహ నేను అక్కడ మా యింట్లో అద్దెకున్నవాళ్ళ బాధలు పడలేక యీ పోర్షన్‌లో అద్దెకు వచ్చాను!'' అన్నాడాయన ఏటోచూస్తూ.

''మ్యుచ్యువల్ ట్రాన్స్‌ఫరన్న మాట!''

అప్రావ్ బిగ్గరగా నవ్వాడు. మిగతా వాళ్ళందరూ నవ్వాలా. వద్దా అన్నట్లు చూస్తూండి పోయారు. □

కావలెను

మా డెయిరీ, ప్లాస్టిక్ నావల్టీస్ ప్రసిద్ధ కాలెండర్లకు ఏజెంట్లు కావలెను.

Oriental Calendar Mfg. Co.
Sec. 10, P.B. No. 11212,
CALCUTTA-14.

కొత్త నవలలు వచ్చాయి!
నవలా సాహిత్య ప్రపంచంలో మహా సంచలనం!!
సినీ రచయిత
జి.యల్. సత్యారెడ్డి రచన
(సత్యవతీ సత్యం)
ఈ సమాజంలో ఓ అమ్మాయి
(ఇదో ప్రణయామృత స్రవంతి)
అభిమాన డిటెక్టివ్ రచయిత N.S. నాగిరెడ్డి రచన
సర్ప వ్యూహం
(న్యూవేవ్ సస్పెన్స్ థ్రిల్లర్)
ప్రతులకు:
యం.బి.ఆర్. పబ్లికేషన్స్